డీఎస్పీ ప్రణీత్‌రావు వ్యవహారంపై నివేదిక

- కేసు సీఐడీ లేదా సిట్‌కు అప్పగించే అవకాశం

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) డీఎస్పీ ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసు శాఖ నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. దీంతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ప్రణీత్‌రావుపై చర్యలకు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు సీఐడీ పోలీసులకు లేదా సిట్‌కు కేసును అప్పగించనున్నట్టు తెలిసింది. ఎస్ఐబీ ఆఫీస్‌లో సీసీ కెమెరాలు ఆఫ్ చేసి, పలు రికార్డులు మాయం చేయడంతోపాటు 42 హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారనేది ప్రణీత్‌రావుపై ప్రధాన అభియోగం. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచివెళ్లొద్దని పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

12న రాష్ట్రస్థాయి మహిళా సదస్సు

- టెలికాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి వెల్లడి

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి మహిళా సదస్సును నిర్వహించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల సభ్యులతో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ నేపథ్యంలో పరేడ్‌గ్రౌండ్‌లో చేసే సభా ప్రాంగణం, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై శాంతికుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. టెలికాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రోడ్లు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

- కీసరలో నందివాహనుడికి భస్మాభిషేకం

జగమంతా జంగముడి సేవలో..

అరె ఓ జంగమా.. విబూది లింగమా.. అంటూ జగమంతా జంగముడి సేవలో తరించింది. శైవాలయాలు, శివ పంచాయతన ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదిన శోభ కనిపించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ శైవక్షేత్రాలన్నీ వేలాది భక్తులతో కిక్కిరిసి కనిపించాయి. గల్లీల్లోని గుడి మొదలు ప్రసిద్ధ ఆలయం వరకు అన్నిచోట్లా పంచాక్షరి మంత్రం మార్మోగింది. శుక్రవారం ఉదయం నుంచి శనివారం తెల్లవారు జాము వరకు విశేష పూజలు కొనసాగాయి. లింగోద్భవ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తలోకం ఉత్సాహం ప్రదర్శించింది. బిల్వార్చనలు, సంతత ధారాభిషేకాలతో తడిసి ముద్దయిన శివలింగాన్ని చూస్తూ భక్తులు తన్మయత్వంతో కైమోడ్పులర్పించారు.

– హైదరాబాద్, నమస్తే తెలంగాణ

- భక్తులతో కిక్కిరిసిన వేములవాడ క్షేత్రం

రెండు కోర్సులతో గిరిజనవర్సిటీ

- 2024-2025 విద్యా సంవత్సరం నుంచి బీఏ ఇంగ్లిష్, బీఏ సోషల్‌సైన్స్‌లో అడ్మిషన్లు
- ములుగులో గిరిజన వర్సిటీ క్యాంపస్‌తోపాటు హనుమకొండ వెయ్యిస్తంభాల గుడిలో కల్యాణ మండపం ప్రారంభించిన కిషన్‌రెడ్డి

వర్సిటీ క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సీతక్క, ఎంపీ కవిత

ములుగు, మార్చి 8 (నమస్తే తెలంగాణ)/హనుమకొండ చౌరస్తా/వరంగల్: సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరం నుంచి బీఏ ఇంగ్లిష్, బీఏ సోషల్‌సైన్స్ విభాగంలో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభిస్తామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జీ కిషన్‌రెడ్డి తెలిపారు. సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ క్యాంపస్‌ను శుక్రవారం ఆయన ములుగు జిల్లా జాకారంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో భూమిని అప్పగించిన తర్వాత డీపీఆర్ సిద్ధం చేసి వర్సిటీ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీలో 35% సీట్లు ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం కేటాయించామని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. టూరిజం హబ్‌గా ఉన్న ములుగు జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్నదని తెలిపారు. ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఏర్పాటుకు బీఆర్ఎస్ పదేండ్లుగా ఎంతో కృషి చేసిందని వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, యూనివర్సిటీ ఓఎస్డీ వంశీకృష్ణారెడ్డి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ పోరిక తుకారాం పాల్గొన్నారు.

వెయ్యేండ్లు ఉండేలా కల్యాణ మండపం

వెయ్యేండ్లు ఉండేలా వేయిస్తంభాల కల్యాణ మండపాన్ని నిర్మించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల కల్యాణమండపాన్ని ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన పునఃప్రారంభించారు. కుటుంబసమేతంగా రుద్రేశ్వరునికి ప్రత్యేకపూజలు చేసి, శివ పార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వేయి స్తంభాల గుడికి యునెస్కో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కల్యాణ మండపాన్ని నిర్మించిన శిల్ప కళాకారుతో పాటు స్థపతి శివకుమార్, ఇంటాక్ కన్వీనర్ పాండురంగారావు, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, నంది విగ్రహాన్ని రూపొందించిన శిల్పులను సన్మానించారు. ఏఎస్సై ఉద్యోగులను సత్కరించారు.

ఆర్కియాలజీ అధికారులపై సీరియస్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆర్కియాలజీ అధికారులపై సీరియస్ అయ్యారు. వేదికపై కిషన్‌రెడ్డి మాట్లాడకముందే ఆర్కియాలజీ అధికారి మల్లేశం 'ఓట్ ఆఫ్ థ్యాంక్స్' చెప్పాలని మైక్‌లో అనడంతో మంత్రితోపాటు అక్కడే ఉన్న బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో తేరుకున్న సదరు అధికారి ఎలాంటి ప్రొటోకాల్ పాటించకుండా ఇప్పుడు పసునూరి దయాకర్, ఎంపీ మాట్లాడాలని అనడంతో అక్కడున్నవారు మరోసారి సీరియస్ అయ్యారు.

సీతారాంనాయక్ ఇంటికి కిషన్‌రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం హనుమకొండలోని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ ఇంటికి వెళ్లి బీజేపీలో చేరాలని ఆహ్వానించారు. దీనిపై సీతారాంనాయక్ స్పందిస్తూ.. కిషన్‌రెడ్డి తన ఇంటికి రావడం సంతోషంగా ఉన్నదని, త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.

శిలాఫలకంపై మహిళా ఎంపీ పేరు మాయం

అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడే మహిళా ప్రజాప్రతినిధులకు అగౌరవం ఎదురైంది. గిరిజనవర్సిటీ క్యాంపస్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకంపై ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎంపీతోపాటు మరికొందరు మహిళా ప్రజాప్రతినిధుల పేర్లను నమోదు చేయకపోవడం విమర్శలకు దారితీసింది. దీనిపై ఎంపీ కవిత ప్రారంభోత్సవ వేదికపైనే విచారం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్‌ను అధికారులు పాటించలేదని, శిలాఫలకంపై తన పేరుతోపాటు జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీల పేర్లను నమోదుచేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో సైతం తన ఫొటోను ముద్రించకపోవడం సరికాదని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి కల్పించుకొని యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తమకు ప్రొటోకాల్ విషయాలు తెలియవని కారణంగా పొరపాటు జరిగిందని, రెండు మూడు రోజుల్లో ప్రొటోకాల్ ప్రకారం శిలఫలకాన్ని మారుస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్క్ క్యాటగిరీ టాపర్లు నలుగురు మనోళ్లే

- బీఆర్క్ స్టేట్ టాపర్‌గా దేవజ్యోతిరాయ్ బర్మన్
- బీ ప్లానింగ్ టాపర్‌గా జెస్విన్ జోస్
- జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ఐఐటీ, ఎన్ఐటీలు సహా ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు గత జనవరి 24న నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్ -2 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో ఆలిండియా క్యాటగిరీ ర్యాంకుల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. ఏకంగా నలుగురు విద్యార్థులు క్యాటగిరీ ర్యాంకులను సొంతం చేసుకొన్నారు. ఆలిండియా ఎస్సీ క్యాటగిరీ టాపర్‌గా రాష్ట్ర విద్యార్థి వివేక్‌జిత్ దాస్ నిలువగా, ఎస్టీ క్యాటగిరీ టాపర్లుగా బోడ ప్రభంజన్‌దాస్, బానోత్ రిత్విక్‌లిద్దరు రాణించారు. ఇక పీడబ్ల్యూడీ (వికలాంగ) కోటా టాపర్‌గా రాష్ట్ర విద్యార్థి చుంచికల శ్రీచరణ్ నిలిచారు. బీఆర్క్‌లో తెలంగాణ స్టేట్ టాపర్‌గా దేవజ్యోతి రాయ్ బర్మన్ నిలువగా, బీ ప్లానింగ్‌లో తెలంగాణ టాపర్‌గా జెస్విన్ జోస్ నిలిచారు. బీఆర్క్‌లో తమిళనాడు విద్యార్థి ఆర్ ముత్తు, బీ ప్లానింగ్‌లో ఏపీ విద్యార్థి కే సాకేత్ ప్రణవ్‌లు మాత్రమే జాతీయంగా 100 పర్సంటైల్ సాధించారు.

రాష్ట్ర విద్యార్థుల ప్రతిభ..

విద్యార్థి పేరు	స్కోర్	క్యాటగిరీ ర్యాంకు
వివేక్‌జిత్ దాస్	99.949583	బీఆర్క్ ఆలిండియా ఎస్సీ టాపర్
బోడ ప్రభంజన్ జాదవ్	99.8797751	బీఆర్క్ ఆలిండియా ఎస్టీ టాపర్
బానోత్ రిత్విక్	99.8797751	బీఆర్క్ ఆలిండియా ఎస్టీ టాపర్
చుంచికల శ్రీచరణ్	99.41245	బీఆర్క్ ఆలిండియా పీడబ్ల్యూడీ (వికలాంగుల) టాపర్
దేవజ్యోతి రాయ్ బర్మన్	99.0401396	బీఆర్క్ తెలంగాణ టాపర్
జెస్విన్ జోస్	99.9758804	బీ ప్లానింగ్ తెలంగాణ టాపర్

మైనార్టీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీగా తఫ్సీర్ ఇక్బాల్

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ శాఖ స్పెషల్ సెక్రటరీగా ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్‌ను నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొన్నటి వరకు ఆ బాధ్యతలను ఒమర్ జలీల్ ఐఏఎస్ (రిటైర్డ్) నిర్వర్తించారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు తఫ్సీర్ ఇక్బాల్ ఐఎస్‌డబ్ల్యూ డీఐజీగా అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని సీఎస్ శాంతికుమారి పేర్కొన్నారు.

మహిళలకు సమాన అవకాశాలు అందాలి

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): అన్నిరంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలనలో మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలిపారు. మహిళా సాధికారిత, ఆర్థిక స్వావలంబన కోసం మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారెంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని వెల్లడించారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహాదేవుడిని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు.

మహిళలకు శుభవార్త చెప్తాం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

పెద్దపల్లి జిల్లా మంథనిలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, మార్చి 8 (నమస్తే తెలంగాణ): మహిళా సాధికారతను పెంచేలా.. వారి హక్కులను కాపాడేలా రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం తరఫున మహిళలకు మంచి శుభవార్త చెప్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని భిక్షేశ్వరస్వామి ఆలయంలో శ్రీధర్‌బాబు పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శుభవార్తకు సంబంధించిన వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు, నిపుణుల బృందం పరిశీలిస్తున్నదని, వారిచ్చే నివేదిక మేరకు సర్కారు తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటడం, ప్రాజెక్టుల్లోనూ నీటి నిల్వలు తగ్గిపోవడంతో ఈ వేసవిలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించినట్టు తెలిపారు.

స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుకు ఇబ్బందులు

అప్‌లోడ్ కానీ సీబీఎస్ఈ, ఐసీఐసీ విద్యార్థుల డాక్యుమెంట్లు

- ప్రతి ఏడాదీ ఇదే సమస్య ఉత్పన్నం
- లోపాన్ని సరిదిద్దని అధికారులు
- అవగాహన రాహిత్యంతో నష్టపోతున్న విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకొనేందుకు సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్), ఐసీఎస్ఈ (ఇండియన్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తిస్థాయిలో కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏటా ఇదే సమస్య ఉత్పన్నమవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అందుకు తుది గడువు ఈ నెల 31న ముగియనున్నది. అయితే, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుల స్వీకరణ విజయవంతం కావడం లేదు. దాంతో విద్యార్థులు బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీ సంక్షేమశాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఆ విద్యార్థుల డాటా లేదు

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉన్నది. అందుకు తొలుత విద్యార్థులు తమ పదో తరగతి హాల్‌టికెట్ నంబర్‌ను ప్రధానంగా ఎంట్రీ చేయాలి. ఆ తరువాతనే మిగతా వివరాలంటే ఆధార్, బ్యాంక్ అకౌంట్, స్టడీ సర్టిఫికెట్ల అప్‌లోడ్‌కు సంబంధించిన ఆప్షన్స్ సైట్‌లో డిస్‌ప్లే అవుతాయి. అప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఇక్కడే అసలు సమస్య ఎదురవుతున్నది. తెలంగాణ రాష్ట్ర సెంకడరీ బోర్డు ఎడ్యుకేషన్ ద్వారా పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేయగానే వివరాలన్నీ సైట్‌లో డిస్‌ప్లే అవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగానే కొనసాగుతున్నది.

కానీ, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ద్వారా పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మాత్రం స్కాలర్‌షిప్‌లకు రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతున్నారు. వీరు పదోతరగతి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసినా వివరాలు సైట్‌లో రావడం లేదు. రిజిస్ట్రేషన్ అక్కడితోనే ఆగిపోతున్నది. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతున్నారు. ఇదే విషయమై సంక్షేమ అధికారులను సంప్రదించగా.. తెలంగాణ బోర్డ్‌కు సంబంధించిన డాటా మాత్రమే తమ వద్ద ఉన్నదని తెలిపారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పదో తరగతి డాటా తమ వద్ద లేదని చెప్పారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యార్థులు తమ పదో తరగతి మెమోను తీసుకొని జిల్లా సంక్షేమశాఖ అధికారులను సంప్రదించాలని, అక్కడ వారు దానిని అథెంటికేషన్ చేస్తారని, తద్వారా పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

ఏటా ఇదే సమస్య

ఇదిలావుండగా, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ప్రతీ సంవత్సరం ఇదే రకమైన సమస్య తలెత్తుతున్నదని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. అయినప్పటికీ సంక్షేమశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవగాహన రాహిత్యంతో, చెప్పేవారు లేక అనేక మంది విద్యార్థులు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దూరమవుతున్నారని వివరించారు. ఇక జిల్లా సంక్షేమశాఖ అధికారులను సంప్రదించినా త్వరితగతిన అథెంటికేషన్‌ను పూర్తి చేయడం లేదని, ఒకటికి పదిసార్లు కార్యాలయాల చుట్టూ తిప్పించుకొంటున్నారని తెలిపారు. ఇకనైనా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తాం

- త్వరలో ఉద్యోగులకు బకాయిలు
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 8: ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రూ.2 కోట్లతో చేపట్టే బస్టాండ్ ఆధునీకరణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ వచ్చేలోగా ఉద్యోగుల పాత బకాయిలను చెల్లించేందుకు జీవో తీసుకొస్తామని ప్రకటించారు. ఆర్టీసీలోని 50 వేల మంది ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు 26 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. ప్రస్తుతం వంద శాతం ఆక్యుపెన్సీ వస్తున్నదని చెప్పారు. ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు కొత్త బస్టాండ్ల నిర్మాణం కూడా చేపడుతామని అన్నారు.

ధాన్యం అమ్మి... బియ్యం కొంటున్నరు!

- పౌరసరఫరాల శాఖలో విచిత్ర పరిస్థితి
- నిరుడు కొన్న సన్నొడ్లు వేలంలో విక్రయం
- సన్నబియ్యం కొనుగోలుకు నిర్ణయం
- కార్పొరేషన్‌కు తప్పని ఆర్థికభారం

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): పౌరసరఫరాల శాఖలో విచిత్ర పరిస్థితి నెలకొన్నది. చేతిలో ఉన్న సన్న ధాన్యాన్ని వేలం ద్వారా విక్రయించిన ఈ సంస్థ.. తాజాగా సన్నరకం బియ్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టెండర్ల ద్వారా 2.20 లక్షల టన్నుల పోర్టిఫైడ్ సన్న బియ్యం కొనుగోలుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హాస్టళ్లు, గురుకులాలు, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో సన్నబియ్యం భోజనం కోసం పౌరసరఫరాల సంస్థ అవసరమైన సన్న బియ్యాన్ని ఆయా సంస్థలకు సరఫరా చేస్తుంది. ఇందుకు అవసరమైన సన్నబియ్యాన్ని ఇప్పటివరకు సదరు సంస్థ కొనుగోలు చేసిన ధాన్యం నుంచి, మిల్లర్ల నుంచి సేకరిస్తూ వచ్చింది. గత కొన్నేండ్లుగా ఇదే విధానాన్ని అమలు చేస్తున్నది. దీంతో సంస్థపై ఆర్థిక భారాన్ని తగ్గించారు. అయితే ఇప్పుడు మాత్రం ప్రత్యేకంగా టెండర్ల ద్వారా కొనుగోలుకు నిర్ణయించింది. 2022-23 యాసంగి సీజన్‌లో 35 లక్షల టన్నుల ధాన్యాన్ని వేలం ద్వారా విక్రయించింది. దీనిలో 1.59 లక్షల టన్నుల సన్న ధాన్యాన్ని కూడా వేలం ద్వారా అమ్మింది. హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థ ఈ ధాన్యాన్ని గన్నీ, మార్కెట్ ఫీజు కాకుండా క్వింటాకు రూ.2,259.9కి దక్కించుకున్నది. తమ దగ్గర ఉన్న ధాన్యాన్ని ఆనాడు విక్రయించి ఇప్పుడు సన్న బియ్యం కొనుగోలు చేయడమేంటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నిర్ణయంతో సంస్థపై ఆర్థికభారం పడే అవకాశం ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లెక్కన క్వింటా సన్న బియ్యానికి గరిష్ఠంగా రూ.2,500 వరకు ఉండేది. కానీ ఇప్పుడు టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తే ఎంత ధర పలుకుతుందనే దానిపై స్పష్టత లేదు.

మిల్లర్ల వద్ద క్వింటాల్‌కు 3,800కు పైనే ధర

సాధారణంగా మిల్లర్ల నుంచి నేరుగా సన్న ధాన్యం కొనుగోలు చేస్తే క్వింటాకు రూ.3,800 నుంచి రూ.4 వేల వరకు ధర పడనున్నది. ఈ నేపథ్యంలో సంస్థపై ఆర్థికభారం పడే అవకాశం ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వేలం ద్వారా విక్రయించిన 1.59 లక్షల టన్నుల సన్న ధాన్యాన్ని ఉంచుకొని మిల్లింగ్ చేయిస్తే సుమారు 1.06 లక్షల టన్నుల బియ్యం వచ్చేవని, ఈ మేరకు సంస్థపై ఆర్థికభారం తగ్గే అవకాశం ఉండేది.

భారత ప్రభుత్వం
తపాలా శాఖ

''డాక్ సదన్, హైదరాబాద్, తెలంగాణ సర్కిల్ వద్ద ఎకొస్టిక్ ఎన్‌క్లోజర్‌తో 200 KVA, త్రీ ఫేజ్ E/A సెట్ యొక్క SITC'' పని కొరకు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(E), పోస్టల్ ఎలక్ట్రికల్ డివిజన్, బెంగళూరు వారు ఆన్‌లైన్ పర్సంటేజ్ రేట్ ఇ-టెండర్లు కోరుతున్నారు. **అంచనా వ్యయం: రూ. 28,38,936/-, బయానా: రూ. 56,779/- పూర్తిచేయు కాలం: 90 రోజులు**, NIT No. 135/EEE/PED/BGL/2023-24 ప్రకారం. ఆన్‌లైన్ టెండర్ల దాఖలుకు చివరి తేదీ: **18-03-2024న ఉ॥ 11.00 గం.వరకు.** టెండరు తెరచు తేదీ: **19-03-2024న ఉ॥ 11.30 గం.కు.** సవివరమైన టెండరు ప్రకటన, టెండరు డాక్యుమెంట్లు, సవరణ (ఏదైనా ఉంటే) మరియు ఇతర సూచనలను వెబ్‌సైట్: **https://eprocure.gov.in/eprocure/app** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును లేదా ఆన్‌లైన్‌లో చూడవచ్చును. తదుపరి స్పష్టీకరణల కొరకు సంప్రదించగలరు: **080-26676802/804.**

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(E)

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia. ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

దిగువ తెలిపిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్‌లోగల రైల్వే లైన్లు మరియు ఆవరణలు వినియోగించు వారందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:
విద్యుదీకరణ చేయు సెక్షన్: KZJ స్టేషన్ వద్ద DSL/KZJ నందు కొత్త ఆరు లైన్ల యొక్క Loc DSL/4001 (Ch/637.50) నుండి కొత్త ట్రాక్షన్ స్ట్రక్చర్ నం. Loc DSL/4031 (Ch/955.50) ఆరు లైన్లు (TKM: 1.163KM).
విద్యుదీకరణ చేయు సెక్షన్: KZJ స్టేషన్ వద్ద DSL/KZJ నందు కొత్త ఆరు లైన్ల యొక్క Loc DSL/4001 (Ch/637.50) నుండి కొత్త ట్రాక్షన్ స్ట్రక్చర్ నం. Loc DSL/4031 (Ch/955.50) ఆరు లైన్లు (TKM: 1.163KM), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్‌లోని పై సెక్షన్‌లో 25kV, 50Hz, A.C. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో 14.03.2024న లేదా ఆ తరువాత విద్యుత్ సరఫరా జరుగుతుంది. సదరు తేదీ నుండి అన్నివేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్‌లో విద్యుత్ ప్రవహిస్తున్నట్లుగా భావించాలి మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ కూడా సదరు ఓవర్‌హెడ్ లైన్ సమీపంలోకి ప్రవేశించరాదు లేదా పని చేయరాదు.

A0305 డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/గతి శక్తి/సికింద్రాబాద్
PUB/0245

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

SUPER HIT...నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15PM	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.00PM
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25PM	INOX సత్యనెక్లస్ - కవాడిగూడ 11.00AM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.45PM	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.35PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.15PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50PM	మీరజ్ - ఐడిపిఎల్ 7.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 7.50PM	మీరజ్ - చందానగర్ 1.15PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.00PM	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.30PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 1.15PM	AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.30AM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 12.00PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.15PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.50PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.15PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 2.50PM	ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.20PM	జెపి - చందానగర్ 4.45PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30PM

పివిఆర్‌యస్2 - వరంగల్	పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	విట్రోస్ సినిప్లెక్స్ - మిర్యాలగూడ
SVC శ్రీతిరుమల - ఖమ్మం	ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఏషియన్‌శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమ - కరీంనగర్	SVC జెమిని - మంచిర్యాల
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్	SVC మల్టిప్లెక్స్ - గద్వాల్	మిరజ్ ఎ/సి - రాయచూర్
పివిఆర్‌వేణు - నిజామాబాద్		